# కీర్తన 10

యెహోవా, నీవెందుకు దూరముగా నిలుచున్నావు? ఆపత్కాలములలో నీ వెందుకు దాగియున్నావు?
2 దుష్టుడు గర్వించి, దీనుని వడిగా తరుముచున్నాడు. వారు యోచించిన మోసక్రియలలో తామే
చిక్కుకొందురు గాక
3 దుష్టులు తమ మనోభిలాషనుబట్టి అతిశయపడుదురు. లోభులు యెహోవాను తిరస్కరింతురు
4 దుష్టులు పొగరెక్కి యెహోవా విచారణ చేయబడనుకొందురు. దేవుడు లేడని వారెల్లప్పుడు
యోచించుదురు.
5 వార్లెలప్పుడు భయము మానుకొని ప్రవర్తింతురు. నీ న్యాయవిధులు ఉన్నతమైనవై వారి దృష్టికి
అందకుండును. వారు తమ శత్రువులనందరిని చూచి తిరస్కరింతురు.
6 –మేము కదల్చబడము, తరతరములవరకు ఆపద చూడము, అనివారు తమ హృదయములలో
అనుకొందురు
7 వారి నోరు శాపముతోను కపటముతోను వంచనతోను నిండియున్నది. వారి నాలుక క్రింద చేటును
పాపమును ఉన్నవి.
8 తామున్న పల్లెలయందలి మాటుచోటులలో పొంచియుందురు. చాటైన స్థలములలో నిరపరాధులను
చంపుదురు. వారి కన్నులు నిరాధారులను పట్టుకొనవలెనని పొంచి చూచును
9 గుహలోని సింహమువలె వారు చాటైన స్థలములలో పొంచి యుందురు. బాధపడువారిని తమ వలలోనికి
లాగి పట్టుకొందురు
10 కాగా నిరాధారులు నలిగి వంగుదురు, వారి బలాత్కరమువలన నిరాధారులు కూలుదురు
11 –దేవుడు మరచిపోయెను, ఆయన విముఖుడై యెప్పుడును చూడకుండును అని వారు తమ
హృదయములలో అనుకొందురు
12 యెహోవా లెమ్ము, దేవా బాధపడువారిని మరువక నీ చెయ్యి యెత్తుము
13 దుష్టులు దేవుని తృణీకరించుట యేల? నీవు విచారణ చేయవని వారు తమ హృదయములలో
అనుకొనుటయేల?
14 నీవు దీనిని చూచియున్నావు గదా, వారికి ప్రతికారము చేయుటకై నీవు చేటును పగను కనిపెట్టి
చూచుచున్నావు. నిరాధారులు తమ్మును నీకు అప్పగించుకొందురు. తండ్రిలేనివారికి నీవే సహాయుడవై
యున్నావు
15 దుష్టుల భుజమును విరుగగొట్టుము. చెడ్డవారి దుష్టత్వము ఏమియు కనబడకపోవువరకు
దానిని గూర్చి విచారణ చేయుము.
16 యెహోవా నిరంతరము రాజైయున్నాడు. ఆయన దేశములోనుండి అన్యజనులు నశించిపోయిరి
17 యెహోవా, లోకులు ఇకను భయకారకులు కాకుండునట్లు బాధపడువారి కోరికను నీవు వినియున్నావు
18 తండ్రిలేనివారికిని నలిగినవారికిని న్యాయము తీర్చుటకై నీవు వారి హృదయము స్థిరపరచితివి, చెవియొగ్గి
ఆలకించితివి.

# Psalms 10

Why standest thou afar off, O LORD? why hidest thou thyself in times of trouble?

2 The wicked in his pride doth persecute the poor: let them be taken in the devices that they have imagined.

3 For the wicked boasteth of his heart's desire, and blesseth the covetous, whom the LORD abhorreth.

4 The wicked, through the pride of his countenance, will not seek after God: God is not in all his thoughts.

5 His ways are always grievous; thy judgments are far above out of his sight: as for all his enemies, he puffeth at them.

6 He hath said in his heart, I shall not be moved: for I shall never be in adversity.

7 His mouth is full of cursing and deceit and fraud: under his tongue is mischief and vanity.

8 He sitteth in the lurking places of the villages: in the secret places doth he murder the innocent: his eyes are privily set against the poor.

9 He lieth in wait secretly as a lion in his den: he lieth in wait to catch the poor: he doth catch the poor, when he draweth him into his net.

10 He croucheth, and humbleth himself, that the poor may fall by his strong ones.

11 He hath said in his heart, God hath forgotten: he hideth his face; he will never see it.

12 Arise, O LORD; O God, lift up thine hand: forget not the humble.

13 Wherefore doth the wicked contemn God? he hath said in his heart, Thou wilt not require it.

14 Thou hast seen it; for thou beholdest mischief and spite, to requite it with thy hand: the poor committeth himself unto thee; thou art the helper of the fatherless.

15 Break thou the arm of the wicked and the evil man: seek out his wickedness till thou find none.

16 The LORD is King for ever and ever: the heathen are perished out of his land.

17 LORD, thou hast heard the desire of the humble: thou wilt prepare their heart, thou wilt cause thine ear to hear:

18 To judge the fatherless and the oppressed, that the man of the earth may no more oppress.